ప్రజాశక్తి
గురువారం 3 జులై 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

అన్న క్యాంటీన్‌లో పరిశీలన

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఏడు అన్న క్యాంటీన్లలో పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ వై.ఓ నందన్ నిర్వాహకులను ఆదేశించారు. మద్రాస్ బస్టాండ్ కూరగాయల మార్కెట్ సమీపంలోని అన్న క్యాంటీన్ ను కమిషనర్ బుధవారం సందర్శించి ఆహార నాణ్యతను పరిశీలించారు. సురక్షిత తాగునీరు ప్రజలకు అందు బాటు లో ఉంచాలని, టోకెన్ విధానాన్ని అమలు చ్చేయాలన్నారు. ప్రాంగణాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. పొగతోట ప్రాంతంలో జరుగుతున్న డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను కమిషనర్ పర్యవేక్షించారు.

ఎర్ర జెండా మీకు అండగా ఉంటుంది..!

కరేడు ప్రజలకు వామపక్ష నేతల హామీ - భూసేకరణ ప్రాంతాల్లో విస్తృత పర్యటన

"మీరేమి ఆందోళన పడొద్దు.. ప్రభుత్వం ఇచ్చిన నోటీసులు చెల్లవ్.. ఏ కష్టమొచ్చినా ఎర్రా జెండా మీకు అండగా ఉంటుంది.." అని వామపక్ష నాయకులు కరేడు ప్రజలకు,రైతులకు హామీనిచ్చారు. బుధవారం విజయవాడ నుంచి వచ్చిన పది వామపక్ష పార్టీల నేతలు కరేడు పంచాయతీలోని పలు ఎస్‌సి, ఎస్‌టి కాలనీలు, కరేడు గ్రామంలో పర్యటించారు. ప్రజలను అడిగి భూ సేకరణ వివరాలు తెలుసుకున్నారు. మా తాతలు.. ముత్తాతలు ఇక్కడే పుట్టారని.. ఇప్పుడు మమ్మల్ని వెళ్లమంటే ఎక్కడికి వెళ్లాలంటూ మహిళలు నేతల ఎదుట వాపోయారు. ఈ విషయంలో ఎంత దూరమైనా వెళ్తామని.. ఎర్రా జెండా మీకు తోడుగా ఉంటుందని నేతలు హామీనిచ్చారు.

దేవాలయంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

కరేడులో ఇండో సోల్ కంపెనీకి, విలువైన భూములను, కట్టబెట్టడానికి, , బలవంతపు భూసేక రణ చేయడం నిరసిస్తూ, ఉప్పరపాలెం, రామకృష్ణాపురం , పొట్టేనుగుంట గిరిజన కాలనీలను, ఖాళీ చేయించడానికి నిరసిస్తూ, ఆదివారం కరేడు గ్రామస్తులు వేలాదిమంది, జాతీయ రహదారి దిగ్బంధం చేశారు. 39 మందిపై నాన్ బెయిల్ బుల్ కేసులు పెట్టారు. పోలీసు ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ, ప్రజానీకానికి సంఘీభావం తెలియ జేస్తూ, పది వామపక్ష పార్టీలు, బుధవారం కరేడు పంచాయతీలోని , రామకృష్ణాపురం, ఉప్పరపాలెం , పొట్టేనుగుంట, అలగాయపాలెం ఎస్‌సి కాలనీ, బాల కోటయ్య సంఘం, కరేడు గ్రామంలో, పర్యటించి నాయకులు పలు సభలలో మాట్లాడారు. , మా ఇల్లు, మా భూములు, మా చెట్లు, మా నీరు, పోతున్నాయని, కన్నీరుగా, మున్నీ రుగా, విలపిస్తున్న, కరేడు ప్రజానీకానికి, వామపక్షాల పర్యటన ఊరటం ఇచ్చింది. ధైర్యం, భరోసా ఇచ్చింది. మీరు అండగా ఉంటే, మేము, ప్రాణాలైనా ఇస్తాము గాని, మా భూములు, ఇల్లు మాత్రం వదులుకోమని, పర్యటనలో నాయకుల ఎదుట ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఇండోసోల్ కంపెనీ, భూమాఫియా కంపెనీ. రైతుల భూములు ఆరు చౌకగా కొల్లగొట్టి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడమే లక్ష్యం.అన్నారు. ఒక్క చోట కూడా పరిశ్రమ పెట్టిన పాపాన పోలేదన్నారు. చేవూరులో రూ.5000 కోట్లు పరిశ్రమ కోసం ఖర్చు చేశారు. 800 మందికి ఉద్యోగాలు ఇస్తామని ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు అన్నారు. . ఇది సోలార్ కంపెనీ మోసం. మాయమాటలు చెప్పి ప్రజల ఆస్తిని దోచుకోవటమే వీరి పని.అన్నారు. కరేడు కంపెనీలుకి ప్రభుత్వం ఐదు వేల కోట్లు ఇండోసోల్ కంపెనీకి, రాయితీ ఇస్తుందని . అంటే కాకులను కొట్టి గద్దలకు వేయడం అంటే ఇదే అన్నారు. 39మంది పై పెట్టిన కేసులను , ప్రభుత్వం ఇచ్చిన భూసేకరణ ప్రకటన రద్దు చేయాలని, బలవంతపు భూసేకరణ ఆపాలని, శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కేవీ ప్రసాద్ మాట్లాడుతూ, కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడుతూ, కరేడు రైతులను సర్వ నాశనం చేస్తున్నారని, ఎన్ని నిర్బంధాలు ఎదురైనా, రైతులకు అండగా నిలబడతామని తెలిపారు. సిపిఐఎంఎల్, రాష్ట్ర నాయకులు చిట్టి పాటీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, నాలుగో తేదీ జరిగే గ్రామ సభలో, ప్రజలందరూ పాల్గొని బలవంతపు భూసేకరణ ఆపాలని, మేము భూములు ఇళ్లు ఇవ్వమని, అర్జీలు ఇవ్వాలని కోరారు. కరేడు రైతులు చేస్తున్న భూ పోరాటానికి నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున నాయకులు కె. సంజయ్‌కుమార్, వి. సుధీర్, వై. మల్లికార్జునరెడ్డి, ఎస్ . నరేష్ కలిసి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, కటారి అజయ్ కుమార్, మంగళ పుల్లయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె. గౌస్, గుడ్లూరు, ఉలవపాడు, కావలి నాయకులు, జి. వెంకటేశ్వర్లు, జీవీబి కుమార్, కల్లూరు మాల్యాద్రి, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆండ్రా మాల్యాద్రి,, ఐద్వా నాయకులు ఎస్‌కె మున్వర్ సుల్తానా, మల్లిక, పద్మ, సీపీఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, జిల్లా సహాయ కార్యదర్శి, పి. మాలకొండయ్య, భూసి సురేష్, సిపిఎంఎల్ పార్టీ, సాగర్, పద్మ నంచార్లు, మోహన్, సిపిఐఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు. డి హరినాథ్,, ఎస్ యు సి ఐ నాయకులు, సురేష్, మల్లి కార్జున , సిపిఎం నాయకులు, జాన్,నాగార్జున రామలక్ష్ము మ్మ, మహేష్,శేషమ్మ సుజాత, విజయ్, లలిత, యలమంద య్యా, గంగపట్నం రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంగా పోరాడి భూములు కాపాడుకుందాం...

రైతులందరూ ఐక్యంగా ఉండి పోరాటం ద్వారా భూములను కాపాడుకుందామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కరేడు పంచాయతీ పరిధిలోని అలగాయపాలెం, బాలకోటయ్య సంఘం, మర్రిచెట్టు సంఘం కాలనీవాసులతో మాట్లాడి ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ప్రజలందరూ ముక్తకంఠంతో తమ భూములు ఇవ్వమని ఆయనకు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ వామపక్షాలు మీ పోరాటానికి అండగా ఉంటామని మీ భూములు కాపాడే వరకు సాయి శక్తుల ఎర్రజెండా అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం కరేడు గ్రామంలో పోలేరమ్మ గుడి వద్ద చెన్నకేశవ స్వామి గుడి వద్ద ప్రజలతో ఆయన మాట్లాడారు. రైతులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు ఆయన ప్రతి ఒక్కరికీ సమస్యకు పరిష్కారం చూపిస్తూ అందరూ కలిసికట్టుగా ఉండి పోరాడితే భూసేకరణ ఆగిపోతుందని తెలియజేశారు.

నినాదాలు చేస్తున్న వామపక్ష నాయకులు

'విశ్వసాయి'లో మరో విద్యార్థి ఆత్మహత్య

కళాశాల విద్యార్థులకు నరకకూపాలుగా మారుతున్నాయి..చదువుకోసం వెళ్తున్న విద్యార్థులకు అక్కడ పరిస్థితులను తట్టుకోలేని బలర్మణం చేస్తున్నారు. పది రోజుల కిందట విశ్వసాయి జూనియర్ కళశాల భక్తవత్సలనగర్‌లో ఓ విద్యార్థి ఆత్మహత్య మరవకముందే తాజాగా బుధవారం ఉదయం మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నారు. ఇందుకు సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి.

-తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు
-యాజమాన్యం నిర్లక్షమంటూ ఆరోపణ
-పదిరోజుల్లో ఇది రెండోది

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నగరంలోని వేదాయపాళెం రామచంద్రారెడ్డినగర్‌కు చెందిన ఉపాధ్యాయులు నాటకం సాయిరాం, తన కుమారుడు నాటకం సాయి రేవంత్‌ను గత ఏడాది జూన్‌లో ధనలక్ష్మీపురంలోని విశ్వసాయి జూనియర్ కాలేజ్‌లో ఎంపిసి కోర్సులో చేర్పించారు. ఇక్కడే హాస్టల్లో రెండో సంవత్సరం చదువుతున్నారు. ఇటీవల వేసవి సెలవులు ముగిసిన తర్వాత హాస్టల్‌కు వెళ్లి ఉంటున్నారు. గత నెల 28 హాస్టల్ వార్డెన్ నరసింహ ఫోన్ చేసి కడుపునొప్పిగా ఉందని, హాస్పటల్‌కు తీసుకెళ్లాలని చెప్పడంతో తండ్రి పోన్‌పే చేశారు. అటు తర్వాత ఏం జరిగిందో తెలియదు. మంగళవారం రాత్రి హాస్టల్లో పరిస్థితి బాగాలేదని, ప్రిన్సిపల్‌తో మాట్లాడాలని తండ్రికి చెప్పినట్లు తెలిసింది. నేను మాట్లాడాతని తండ్రి నచ్చచెప్పినట్లు సమాచారం.బుధవారం ఉదయం 7.30 గంటలకు చూడగా హాస్టల్‌లోని బాత్ రూమ్‌లో సాయి రేవంత్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయం తల్లిదండ్రులకు 8.30 గంటలకు పోన్‌చేసి, ఆరోగ్యం బాగలేదని , చెప్పినట్లు తల్లిదండ్రులు చెబు తున్నారు.

కుమారుడు మృతదేహం వద్ద రోధిస్తున్న తల్లి

ఆత్మహత్యకు కారణాలు తెలియడం లేదు. తల్లి దండ్రులు విశ్వసాయి యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా తన కుమారుడు మృతి చెందారని ఆరోపిస్తున్నారు చేజర్లలో టీచర్‌గా పనిచేస్తున్న సాయిరాంకు ఒక అబ్బాయి, అమ్మాయి ఉన్నారు. అమ్మాయి ఎనిమిదో తరగతి చదువుతున్నారు. కుమారుడు రేవంత్‌పైనే ఆశలు పెట్టుకున్న తల్లి దండ్రులు కుమారుడు మరణంతో బోరున విలపిస్తున్నారు. తన కుమారుడు మరణానికి ఎవరు కారణమో తెల్చాలంటూ డిమాండ్ చేస్తున్నారు. నెల్లూరు రూరల్ పోలీసులకు కాలేజ్ యాజమాన్యంపై ఫిర్యాదు చేశారు. పోలీసులు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు తెలిసింది. పది రోజుల క్రితం సీతారామపురం గ్రామానికి చెందిన ఇంటర్ చదువుతోన్న విద్యార్థిని భకవత్సలనగర్‌లో ఆత్మహత్య చేసుకున్నారు. లక్షలు లక్షలు ఫీజుల తీసుకుంటూ పిల్లల పరిరక్షణ పట్టించుకోవడం లేదనే విమర్శలు కాలేజ్‌యాజమాన్య ఎదు ర్కోంటుంది. ఈ సంఘటనతో కాలేజ్‌లో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. విచారణ జరిపి వాస్తవాలు తెల్చాల్సి ఉంది.

చిత్తశుద్ధితో హామీల అమలు : ఆనం

ఇంటింటికి టిడిపి ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఎన్నికల హామీలలో భాగంగా ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని 1వ వార్డు ముస్తాపురంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి లాంచనంగా ప్రారంభించారు. తొలిరోజు 30 ఇళ్లకు పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి ఏడాదిలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందించి, ఆ కుటుంబ సభ్యులు పొందిన ప్రభుత్వ పథకాల లబ్ధి తెలుసుకుని, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. టిడిపి సీనియర్ నాయకులు తాళ్లూరు గిరి నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి దావా పెంచలరావు, కౌన్సిలర్లు సురా భాస్కర్ రెడ్డి, పడమేకల పెంచలయ్య, ఎం.రాజశేఖర్, 1వ వార్డు అధ్యక్షులు కోయి నరేష్, తోడేటి వెంకటయ్య, తదితరులున్నారు.



ఆత్మకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నియోజకవర్గంలో ఏడాది కాలంలో జరిగిన అభివద్ధి , సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తున్న టిడిపి నాయకులు ,కార్యకర్తలు బుధవారం పర్యటించారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి ఏడాది కార్యక్ర మంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్ళి వారికి మొదటి ఏడాదిలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో , కందుకూరు నియోజకవర్గంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివధి, సంక్షేమం పనులను వివరిస్తూ, వారి సమస్యలను తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్ ,బూత్ లెవెల్ ఇంచార్జ్ లు నియోజకవర్గ టిడిపి నాయకులు అనుబంధ విభాగాలు అధ్యక్షులు సంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. అన్ని మండల పార్టీ అధ్యక్షులు గ్రామ నేతలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం :కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మండలంలో ప్రారంభించారు. బుధవారం మండలంలోని పెంట్రాల ,లింగసముద్రం, యార్రారెడ్డిపాలెం,విశ్వనాధపురం గ్రామాలలో కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. తల్లికి వందనం ఎన్టీఆర్ భరోసా దీపం పథకం యువతకు ఉద్యోగాలు డీఎస్సీ నోటిఫికేషన్ గురించి వివరిస్తూ ఇంటింటికి తిరిగారు.

కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలో చేసిన అభివద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు గురునాథం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను వివరించి స్థానిక సమస్యలను తెలుసుకోవడం జరిగిందని చెప్పారు. టిడిపి నాయకులు వంకాయలపాటి మాల్యాద్రి, ఉన్నం వీరాస్వామి,కిలారి కొండయ్య ముత్తులూరి సుధాకర్, అడపా రంగయ్య, పూరిమిట్ల బాలకోటయ్య, నీలం బ్రహ్మారెడ్డి, గాలంకి ప్రసాద్, ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు ఉన్నారు.

'టిఆర్ఆర్' విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరానికి పీజీ కోర్సులో చేరడానికి నిర్వహించిన ఎపి పీజీ సెట్‌లో మెరుగైన ర్యాంకులు సాధించి తమ ప్రతిభను చాటారని ప్రిన్సిపాల్ ఎం రవి కుమార్ తెలిపారు. బోటనీలో రేణిమాల ప్రియాంక 34 ర్యాంకు, ఎస్‌కె ఉజ్మా 45 వ ర్యాంకు, ఇంగ్లీషులో కే.సామ్సన్ 58 వ ర్యాంకు, కే.భార్గవి 81 వ ర్యాంకు, చరిత్రలో మోజెస్ 85వ ర్యాంకు, రాజనీతి శాస్త్రంలో ఎం శివ 161 ర్యాంకు, సాయి, వీరప్ప, విష్ణు, ముగ్గురికి 279 వ ర్యాంకు, ఏపీ ఎడ్సెట్ లో వై. స్నేహ కి 371, సిహెచ్, ఉదయ 423, బి ,స్వీటీ కి 466 ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవికుమార్ తెలిపారు. ఇంకా పదిమంది విద్యార్థులు 1000 లోపు ర్యాంకులు సాధించాలని, ఈ విద్యార్థులందరినీ ప్రిన్సిపాల్ , కళాశాల సిబ్బంది అభినందిచారు.అదేవిధంగా కళాశాల పూర్వ విద్యార్థిని ఇట్టా సింధుజ సెంట్రల్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ లో ఉత్తీర్ణత సాధించి తమిళనాడులోని తిరువరూర్ లోని సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడులో ఎంఏ (ఇంగ్లీష్) విభాగంలో సీటు సంపాదించడం తమ కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ రవి కుమార్ తెలిపారు. టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రామీణ ప్రాంత విద్యార్థుల్ని మెరుగైనటువంటి ఉన్నత విద్యావకాశాలు అందుకునే విధంగా శిక్షణ ఇవ్వడంలో ముందంజలో ఉంటుందన్నారు.

5న 'పిడుగు మురళి' సంతాప సభ

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక అపోలో వైద్యశాల సమీపంలోని డాక్టరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 5న జిల్లా ఆటో కార్మిక సంఘం నగర కార్యదర్శి పిడుగు మురళి సంతాప సభ నిర్వహిస్తున్నట్లు నగర కమిటీ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేసింది.ఆటో కార్మికుల సమస్యలపై పి.మురళి నిరంతరం పని చేసే వారని, గత నెల 17వ తేదిన ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరమన్నారు. ఆటో కార్మికులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హాజరై సంతాప సభను జయప్రదం చేయాలని కోరారు.

మండల తెలుగు యువత అధ్యక్షులుగా శివప్రసాద్

ప్రజాశక్తి - లింగసముద్రం మండల తెలుగు యువత అధ్యక్షులుగా మండల కేంద్రమైన లింగసముద్రం పంచాయతీ పరిధిలోని జంపాలవారిపాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు జంపాల శివప్రసాద్ ను నియమించారు. ఈ సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులకు కతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో టిడిపి అభివద్ధికి కషి చేస్తానని తెలిపారు.

జంపాల శివప్రసాద్

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఆట కట్టించాలన్న లక్ష్యంతో ఎస్‌పి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్‌పి (అడ్మిన్) సూచనల మేరకు జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజలతో భాగస్వాములయ్యేలా కార్యాచరణ రూపకల్పన రూపొందించింది. ఈ నేపథ్యంలో బుధవారం పలుచోట్ల సమస్యలు, ఆస్థి నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాల గురించి అవగాహన కల్పించారు.

బలవంతపు భూసేకరణ నిలిపివేయాలి : బుర్రా

ప్రజాశక్తి-కందుకూరు : ఉలవపాడు మండలం, కరేడులో వ్యవసాయ భూములను ఇండో సోలార్ కంపెనీకి 8500 ఎకరాలు సేకరించి ఇచ్చేందుకు పభుత్వం బలవంత భూ సేకరణ చేస్తుందని, దీనిని తక్షణమే ఆపాలని కందుకూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. ఇప్పటికే కరేడు పంచాయతీ పరిస రాలలో సుమారు 4855 ఎకరాలు భూసేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందని, ప్రాథమికంగా పోయిన నెల 19వ తేదీన 8438 ఎకరాలకు కరేడు గ్రామంలో భూములు అవసరమైనవి అని అందులో 165 కుటుంబాలు తొలగించాలని జిఒ విడుదల చేశారు. కరేడు గ్రామ పంచాయతీ రైతులు ఇంటి నివేశనదారులు ఎటువంటి పరిస్థితులలో భూములు యివ్వం అంటున్నారు.గ్రామ ప్రజలు అభిప్రాయాన్ని అంగీకరించి ప్రభుత్వం భూసేకరణను విరమించుకోవాలన్నారు .కరేడు రైతులు పోరాటానికి వైసిపి పూర్తి మద్దతు ఇస్తునట్లు ప్రకటించారు. కందుకూరు ఎమ్మెల్యే కరేడు రైతులకు అన్యాయం జరగనివ్వను అని బీరాలు పలుకుతున్నారన్నారు. రైతుల భూములను ఎవరు సేకరిస్తున్నారు.. రైతులకు ఎటువంటి ముందస్తు సమాచారం నోటీసులు ఇవ్వకుండా గ్రామ సభలు నిర్వహించకుండా రైతుల అభిప్రాయం సేకరించకుండా భూములు తీసుకోవడం బలవంత సేకరణ కాదా అని బుర్రా ప్రశ్నించారు. ఇప్పటికైనా రైతులు అభిప్రాయాన్ని గౌరవించి భూ సేకరణను ఆపాలన్నారు.రైతులు తమ భూములు అసలు ఇవ్వం అంటుంటే ఎంఎల్‌ఎ పరిహారం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారుజ జడ్పిటిసి సభ్యులు చేవూరి శ్రీనివాసులు, ఎంపీటీసీ పోకూరి వినయ్, ఎంపీటీసీ 2 ఏ వెంకట రమణయ్య, కరేడు రైతులు బందుల సుందరరామిరెడ్డి, బొమ్మిరెడ్డి శరభారెడ్డి, మేకన పోయిన చెంచయ్య, రామాల కష్ణారెడ్డి, బొమ్మిరెడ్డి పవన్ కుమార్ రెడ్డి, దగ్గుమాటి సుబ్బరామిరెడ్డి,కరేడు గ్రామ పార్టీ అధ్యక్షులు జి చిన్న నాంచార్లు, పి భాస్కర్ కరేటి కోటేశ్వరరావు, బొడ్డు శ్రీధర్ రెడ్డి, తెల్లపాటి కష్ణ, చినిగే శ్రీనివాసులు, ఆలుచూరి రవీంద్రారెడ్డి ,మండల వైసిపి అధ్యక్షులు నన్నెం పోతురాజు ఉన్నారు.

మాట్లాడుతున్న బుర్రా మధుసూదన్ యాదవ్

మోషే జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు

నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే 42వ జన్మదిన వేడుకలు కందుకూరు పట్టణంలోని స్వర్ణ ప్యాలెస్ హెటల్ మినీ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం రాత్రి మోషే యువసేన ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకలకు కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు , మాజీ పట్టణ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు , ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ కుమార్ , బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు , తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ , ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య , నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అక్కిలగుంట ప్రకాశం , నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి అంగులూరి చిన్న కొండయ్య , కందుకూరు నియోజకవర్గం క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు మాల్యాద్రి , కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు , కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గోచిపాతల ప్రసాదు , ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్ , కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శులు కసుకుర్తి నవరత్నం , దువ్వూరి రమేష్ చంద్ర తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కేక్ కట్ చేస్తున్న మోషే..

కౌలు రైతులకు కార్డులు ఇవ్వాలి

ప్రజాశక్తి - లింగసముద్రం

స్థానిక తహసీల్దార్‌కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులకు,గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులకు పంట సాగుదారుని హక్కు ధవీకరణ పత్రం పై అవగాహన సమావేశ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న తహశీల్దార్ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ మన మండలానికి ఇచ్చినటువంటి పంట సాగుదారుని హక్కు ధ్రువీకరణ పత్రం త్వరగా పూర్తిచేయాలని,కౌల్ రైతు తప్పనిసరిగా సిసిఆర్సి కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మండల వ్యవసాయ అధికారి బిరుదుల రవికుమార్ మాట్లాడుతూ ఎవరు అయితే సెంటు భూమి వారి పేరు మీద కూడా లేకుండా ఉన్నా వారు భూమి ఉన్నా రైతుల దగ్గర తాత్కాలికంగా భూమి తీసుకొని పంట సాగు సాగుచేయుచున్న సాగుదారునికి ప్రభుత్వం వ్యవసాయశాఖ నుంచి లభించే సువర్ణావకాశం పంట సాగుదారుని హక్కు దవీకరణ పత్రం అన్నారు. పంట సాగుచేసే నిజమైన రైతుకి హక్కు కల్పించాలి అన్న ఉద్ధేశ్యంతో ఈ ధ్రువీకరణ పత్రం పద్ధకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు.దీనిద్వారా కౌలు రైతు ప్రభుత్వం నుండి లభించే పంట నష్ట పరిహారం,పంట భీమా,అన్నదాత సుఖీభవ పథకం మరియు కొనుగోలు కేంద్రాల ద్వారా పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.కౌలు రైతులు ఈసదవకాశాన్ని సద్వినియోగించుకోవాలసినదిగా మనవి చేశారు.



బిసి రాయ్ సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-నెల్లూరు :డాక్టర్ బిసి రాయ్ పేదలకు అందించిన సేవలే నేటి వైద్యులకు స్ఫూర్తిదాయకమని నారాయణ మెడికల్ గ్రూప్స్ ఏజీఎం చౌకచర్ల భాస్కర్ రెడ్డి అన్నారు.కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా), రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్, డయాడాట్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక పొగతోటలోని నారాయణ మల్టీ స్పెషాలిటీ క్లినిక్ నందు నెల్లూరు డివిజన్ అధ్యక్షులు గోరంట్ల శేషయ్య అధ్యక్షతన జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నారాయణ మెడికల్ గ్రూప్స్ ఏజియం సిహెచ్ భాస్కర్ రెడ్డి మాట్లాడారు. పలువురు వైద్యులను సన్మానించారు. పి.హెచ్.పి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, నాయకులు శాఖవరపు వేణుగోపాల్, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాద్, ఉప్పలపాటి రామదాస్ ఉన్నారు.

'బుర్రా'కు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : మాజీ ఎంఎల్‌ఎ బుర్రా మధుసూదన యాదవ్‌ను బుధవారం మహిళా నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు.వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన రీకాలింగ్ బాబు" మేనిఫెస్టో పేరుతో ఇంటింటికి వెళ్లి చంద్రబాబు మేనిఫెస్టోలో పథకాలు అందాయా లేదా అని ప్రజలను అడిగే కార్యక్రమంలో మహిళా విభాగం కీలకంగా వ్యవహరించాలని మధుసూధన్ యాదవ్ సూచించినారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు జరుగుతున్న పట్టించుకోకుండా, మహిళల రక్షణ పట్టించుకోకుండా కూటమి ప్రభుత్వం పూర్తిగా వైపల్యం చెందిదని నియోజకవర్గంలో ఎక్కడ మహిళలకు అన్యాయం జరిగిన వై.సి.పి మహిళా విభాగం వారికి అండగా నిలవాలని మధుసూధన్ యాదవ్ సూచించారు. మండల ,నియోజకవర్గ ,జిల్లాస్థాయి ల్లో మహిళలందరు సమన్వయంతో పనిచేసేల పలు అంశాల పై చర్చించిన వారిలో మొయిళ్ల గౌరి ,నియోజకవర్గ అధ్యక్షురాలు తుళ్లూరి ఆదిలక్ష్మి,ధరణి తదితరులు ఉన్నారు. అనంతరం బుర్రాను సత్కరించారు.

విద్యుత్ భద్రత వారోత్సవాలు

ప్రజాశక్తి-కందుకూరు : జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలలో భాగంగా బుధవారం కందుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కందుకూరు పట్టణం లోని వివిధ ప్రాంతాలలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకొనవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కందుకూరు డివిజన్లోని కందుకూరు టౌన్,కందుకూరు రూరల్ సబ్ డివిజన్ అధికారులు టీఎం రాఘవేంద్రరావు, ఆర్ విజయ బాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యుత్ ఉద్యోగులు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గుడ్లూరు : ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో ఇద్దరికీ గాయాలైన సంఘటన గుడ్లూరు సమీపంలో ఉప్పుటేరు దగ్గర బుధవారం జరిగింది. గాయపడిన క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు మాచవరం గ్రామానికి చెందిన లోకేష్ కపారావు అనే ఇద్దరు ద్విచక్ర వాహనంపై గుడ్లూరు వచ్చుచుండగా గుడ్లూరు నుంచి కందుకూరు పోయి వెళు తున్న కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది వైద్య కేంద్రం నుంచి సమాచారం వచ్చాక కేసు నమోదు చేసి పరిశీలిస్తామని ఎస్ఐ వెంకట్రావు తెలిపారు

యథేచ్ఛగా మద్యం అమ్మకాలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని ఓ వైన్స్ దుకాణం పక్కనే యథేచ్ఛగా బెల్ట్ షాప్ నిర్వహణ, అదే విధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో మద్యం అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయి. ఆ షాపులో పనిచేస్తున్న పలువురిని ఇదేమిటని అడగ్గా నైట్ సేల్ అని చెప్పడం గమనార్హం. ఇదే విషయాన్ని ఎక్సైజ్ అధికారి రమణమ్మకు ఫోన్ చేసి వివరణ కోరగా, బెల్టు అమ్ముకోమని ఎలాంటి పర్మిషన్లు ప్రభుత్వం మంజూరు చేయలేదని ఎంక్వయిరీ చేసి అలా అమ్మే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ సీనియర్ రాజకీయ నేత చల్లా రవికుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆత్మకూరులో వారి అభిమానులు రక్తదాన శిబిరం నిర్వహించారు. 18వ వార్డు పరిధిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 60 మంది ఈ శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం అందించారు. ఈ కార్యక్రమాన్ని వారు అభిమానులైన షేక్.షరీఫ్, మహేంద్ర, జస్వంత్, లక్ష్మయ్య, చందు, షరీఫ్, చిన్న, పవన్‌కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన అందరికీ ఈ రక్తదాన శిబిరాన్ని సహకరించిన రెడ్‌క్రాస్ నిర్వాహకులైన సాధిక్ హుస్సేన్, వారి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ రెడ్డి అభిమాని షరీఫ్ మాట్లాడుతూ తమ నేత చల్లా.రవికుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఈ రక్తదాన శిబిరం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. రక్తదానం అందించిన వారికి రెడ్‌క్రాస్ తరఫున సర్టిఫికెట్స్ అందించారు.

దామిశెట్టి శీనయ్యకు నివాళి

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని డిబిఎస్ ఇంజనీరింగ్ కాలేజీలో బుధవారం దామిశెట్టి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్, డిబిఎస్ ఇంజనీరింగ్ కాలేజీ వ్యవస్థాపకులు, ప్రముఖ కాపు నాయకులు దామిశెట్టి శ్రీనివాసనాయుడు చిత్రపటానికి విజయవాడ తూర్పు నియోజకవర్గం మాజీ ఎంఎల్ఎ, వంగవీటి రాధాకృష్ణ అశ్రునివాళి అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న డిబిఎస్ ఇంజనీరింగ్ కాలేజీ సెక్రటరీ డాక్టర్ దామిశెట్టి బాల సురేష్ బాబు, కరెస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మరియు మాజీ ఎన్.డి.సి.ఎం.ఎస్. డైరెక్టర్ దామిశెట్టి మల్లికార్జునరావు, కాలేజీ ప్రిన్సిపాల్ టి.వి. రావు, కాలేజీ సిబ్బంది, దామిశెట్టి కుటుంబసభ్యులు, రంగా అభిమానులు పాల్గొన్నారు.

సూర్యనారాయణ సింగ్‌కు సన్మానం

ప్రజాశక్తి-కావలి : నెల్లూరు జిల్లా రెవెన్యూ శాఖలో నీతి, నిజాయితీ, నిబద్ధతలకు నిలువెత్తు అద్దం, ఆరుదైన ఆణిముత్యం డి.ఎ.ఒ. రసపుత్ర సూర్య నారాయణ సింగ్ అని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఎం.సన్నీ వంశీకృష్ణ అధ్యక్షతన సోమవారం రాత్రి ఆర్.డి.ఒ. కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ఆర్.సూర్యనారాయణ సింగ్ "ఉద్యోగ విరమణ సత్కార, సన్మాన సమావేశం"లో పలువురు వక్తలు కొనియాడారు. కావలిలో గ్రామసహాయకుడిగా ఉద్యోగంలో చేరి, జూనియర్, సీనియర్ సహాయకులుగా, ఆర్.ఐ, డిప్యూటీ తహశీల్దారు, తహశీల్దారు, చివరకు డివిజనల్ పరిపాలనాధికారిగా ఉద్యోగ బాధ్యతలు నెరవేర్చారని తెలిపారు. కావలిలో, కొండాపురంలో, కావలి ఆర్.డి.ఒ. కార్యాలయంలో, జిల్లా కలెక్టరేట్లో, వెంకటాచలంలో, మళ్లీ కావలి డివిజన్‌లో పలు మండలాల్లో పని చేసి, ఉత్తమ డిప్యూటీ తహశీల్దారుగా 2 సార్లు, ఉత్తమ తహశీల్దారుగా 3 దఫాలు అవార్డులు అందుకుని రెవెన్యూ ఉద్యోగులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా సూర్యనారాయణను దాదాపు 100 మంది ఉద్యోగులు, ప్రజలు, అభిమానులు, రైతులు, ఆత్మ బంధువులు శాలువాలు కప్పి, పూల బొకేలు, కానుకలు అందజేసి, పూలమాలలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఆర్.డి.ఒ. నుండి చిన్న రెవెన్యూ ఉద్యోగులు కూడా సూర్య నారాయణ సింగ్‌తో తమకు గల అనుభవాలను, అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఇంతటి ఘన సన్మానాన్ని అందించిన తన బంధువులందరికీ సూర్యనారాయణ ధన్యవాదాలు తెలియజేశారు.

బిఎంఆర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి : రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఆయన శ్రేయోభిలాషి కావలి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్ కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థకార్యాలయంలో ఆ సంస్థ ద్వారా చదువుకుంటున్న పేద విద్యార్థులకు, నిరుపేద వృద్ధులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కావలి ఎఎంసి మాజీ చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం జవహర్ భారతి కళాశాల పి.డి.ఆర్. మాల్యాద్రి, డి.శ్రీనివాసులు, మద్దిబోయిన శేషు, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సంస్థ సీనియర్ సభ్యులు ఎంవిఎన్ ప్రసాద రావు, షేక్ ఖాధర్ బాషా, హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షుడు సయ్యద్ ఘనీ బాషా, బిఎంఆర్ అభిమానులు పాల్గొన్నారు.

గోళ్ళ మురళి ఆధ్వర్యంలో..

రాజ్యసభ సభ్యులు బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, సీనియర్ టిడిపి నాయకులు, డాక్టర్ బీద మస్తాన్ రావు జన్మదినం సందర్భంగా అనెమడుగు, సర్వాయపాలెం దగ్గర గిరిజన కాలనీలో బిఎంఆర్, ప్రేమాభిమాని గోళ్ళ మురళి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. దాదాపు 250మంది సమక్షంలో ముందుగా భారీ కేక్ కట్ చేసి, కరతాళ ధ్వనులమధ్య శుభాకాంక్షలు, శుభా భినందనలు తెలియజేశారు. జిల్లా బిసి నాయకులు మాజీ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు దేవరాల సుబ్రహ్మణ్యం, మాజీ మున్సిపల్ చైర్మన్, నగళ్ళ శ్రీనివాస కిరణ్ మాట్లాడారు. కార్యక్రమంలో విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ ఆర్.మాల్యాద్రి, చలపతిరావు, శేషు యాదవ్, గాదంశెట్టి వేణుగోపాల్, పాదర్తి నాగరాజు, ఎన్.శ్రీనివాసులు, శివకృష్ణ, టీసీ మాల్యాద్రి, ఖాదర్ బాషా, ఘనిబాషా, గిరిజన కాలనీ వాసులు హాజరయ్యారు.

జ్యోష్నకు అభినందనలు

ప్రజాశక్తి-కావలి : కావలి మండలంలోని సర్వాయిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం ప్రధానోపాధ్యాయులు పి.రమణ ఆధ్వర్యంలో ఇటీవల పదవ తరగతిలో అత్యధిక మార్కులు 592/600 సాధించిన ఇన్నమూరి. జ్యోష్నను 'రత్తమ్మ ఫౌండేషన్' వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.వి.న్ ప్రసాద్ రావు శాలువతో సత్కరించి,మెమొంటో, జిప్పు ఫైల్, నగదు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సర్వాయిపాలెం ప్రధానోపాధ్యాయులు పి.రమణ మాట్లాడుతూ ఎం.వి.ఎన్. ప్రసాద్‌రావు తన భార్య జ్ఞాపకార్థం 'రత్తమ్మ ఫౌండేషన్' స్థాపించి ఇంత దూరం వచ్చి, అత్యధిక మార్కులు సాధించిన ఇన్నమూరి.జోష్నాను గుర్తించి, సత్కరించడం వల్ల రాబోయే టెన్త్ క్లాస్ విద్యార్థులకు నూతన ఉత్సాహాన్ని కలిగించిందని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలోని బడుగు బలహీన వర్గాల విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్ట్ తరఫున సహాయ సహకారాలు అందించాలని ముఖ్యఅతిథిగా విచ్చేసిన పి.వి.ఎన్. ప్రసాద్‌రావును కోరుకుంటూ ఆయనను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.రమణ, ముఖ్య అతిథిగా విచ్చేసిన 'రత్తమ్మ ఫౌండేషన్' వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.వి.న్. ప్రసాద్‌రావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

డెంగీ నివారణపై అవగాహన

ప్రజాశక్తి - ఉదయగిరి : జాతీయ డెంగీ మాసోత్సవాలపై మలేరియా సబ్ యూనిట్ అధికారి షేక్.గాజుల నౌషద్ బాబు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలోని స్థానికులకు గర్భిణీ, బాలింతలకు వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించి ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వలు లేకుండా చూడాలన్నారు. రాత్రి వేళలో ఆరు బయట నిద్రించే సమయంలో పలుచటి దుస్తులు ధరించి దోమతెరలు వినియోగించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త జబీన్, హెల్త్ అసిస్టెంట్ గద్దె.శ్రీనివాసులు, ఎఎన్ఎం జయమ్మ, ఆశ కార్యకర్త మహబూబ్ జానీ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

'తొలిఅడుగు'పై ఇంటింటి ప్రచారం

కావలిలో..

ప్రజాశక్తి-కావలి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 15వ వార్డులో బుధవారం నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్రమంలో ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు ఘనస్వాగతం పలికారు. మొదట ఎం.ఎల్.ఎ. మహాలక్ష్మమ్మ గుడి అమ్మవారిని దర్శించుకుని నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. 15వ వార్డులో ఉదయం నుంచి పర్యటించి, స్థానికులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎంఎల్ఎగా క్రిష్ణారెడ్డి వచ్చిన తర్వాత తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతి బాబురావు, సీనియర్ నాయకులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, షేక్. మస్తాన్, మొగిలి కల్లయ్య, 15వ వార్డు మాజీ కౌన్సిలర్ ఉప్పు వెంకటస్వామి, పొట్లూరు శ్రీనివాసులు, వల్లేరి వెంకటకిరణ్ కుమార్, దావులూరు దేవకుమార్, బొట్లగుంట శశి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా బుధవారం సుపరిపాలన తొలి అడుగుపై టిడిపి నాయకత్వం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఎంఎల్ఎ కాకర్ల సురేష్ సూచనల మేరకు ఉదయగిరి నియోజకవర్గంలోని మండలాల్లో తొలి అడుగు కార్యక్రమాన్ని మండల కన్వీనర్ల ఆధ్వర్యంలో టిడిపి నాయకుల సహకారంతో నాయకులు కార్యకర్తలు అభిమానులు ఇంటింటికి తిరిగి సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ఏడాది కాలంలో తలపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా వింజమూరు మండలం టిడిపి నాయకత్వంలో ఉదయగిరి టిడిపి పరిశీలకులు వికాస్ హరికృష్ణ సారథ్యంలో వింజమూరులోని కొత్త బస్టాండ్ పరిసర ప్రాంతాలలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్‌టిఆర్ భరోసా పింఛన్, ఉచిత గ్యాస్ పంపిణీ, తల్లికి వందనం, తదితర పథకాలపై వివరించారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, మంచాల శ్రీనివాసులు నాయుడు, అంకినపల్లి ఓబుల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, గురజాల వాసు నాయుడు, గురజాల గోపి, పాములపాటి మాలాద్రి, ఆరుకొండ శ్రీనివాసులు, జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు, కే ఎస్ నాయుడు, ఎం పవన్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

వింజమూరులో...

మాజీ ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డికి సన్మానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డిని బుధవారం నెల్లూరు క్యాంపు కార్యాలయంలో వైసిపి రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు, కార్పొరేటర్ మొయిళ్ల గౌరి సురేష్ రెడ్డి, వైసిపి ఆత్మకూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డిని శాలువాలతో సత్కరించి మొక్కను అందచేశారు. వారి వెంట నాయకులు ఉన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

ఏడాదిలోనే కావలి అభివృద్ధిని చూస్తుంటే మరో 20యేళ్లు కావలి ఎంఎల్ఎగా కావ్య కృష్ణారెడ్డి ఉండడం ఖాయమని, కావ్య కృష్ణారెడ్డికి ప్రజల నుంచి 100 మార్కులు పడ్డాయని రాక్షస పాలన పోయి రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర మంత్రులు, పొంగూరు నారాయణ, నిర్మల రామానాయుడు అన్నారు. కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి పిలుపుమేరకు వారు బుధవారం కావలి ఎంఎల్ఎ నివాసానికి వచ్చారు. వారిని ఎంఎల్ఎ శాలువాలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణంలోని 13వ వార్డు పుల్లారెడ్డి నగర్‌లో రూ.20 లక్షలతో పార్కు ఆధునిక పనులను, వెంగళరావు నగర్లోని రూ.40 లక్షలతో మరమ్మతులు చేయించిన షాదీ మంజిల్, కొత్త మసీదు నుండి ఇందిరమ్మ కాలనీ వరకు కోటి 60 లక్షల రూపాయలు నుడా నిధులతో నిర్మించిన సిసిరోడ్డును ప్రారంభించారు. ఐ లవ్ కావలి ఐకాన్ సెంటర్ వద్ద మంత్రులతో ఎంఎల్ఎ కృష్ణారెడ్డి సెల్ఫీ దిగారు. అక్కడ ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్‌ను ప్రారంభించారు. అనంతరం రైతు బజారు అభివృద్ధి లపనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రాన్ని మాఫియాకు అడ్డాగా మార్చారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అరాచకాలపై వారు మండిపడ్డారు. తొలిసారి కావలి ఎంఎల్ఎగా ఆయిన కావ్య కృష్ణారెడ్డి నిరంతరం అందరి వద్దకు వచ్చి కావలి అభివృద్ధి కోసం పాటు పడుతుంటారన్నారు. కార్యక్రమంలో అధికారులునాయకులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రులు, ఎంఎల్ఎ

నేడు పాఠశాలలు మూసివేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్రవ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలుపుతూ పాఠశాలలు గురువారం మూసివేస్తామని బుధవారం అపస్మా నాయకులు శాంతియుత నిరసన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అపస్మా నాయకులు మాట్లాడుతూ కొంతమంది స్థానిక అధికారుల స్వేచ్ఛాయుత, ఏకపక్ష చర్యలకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రయివేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలు గురువారం మూసి వేయబడతాయని అపస్మా నాయకులు తెలిపారు. సరైన ధ్రువీకరణ లేకుండా ఆర్‌టిఇ 12(1)సి అడ్మిషన్లను బలవంతం చేయడం, షోకాజ్ నోటీసులు జారీ చేయడం, గుర్తింపు రద్దు బెదిరింపులు, ధ్రువీకరణ లేని ఫిర్యాదులు ఆధారంగా పక్షపాత తనిఖీలు నిర్వహించడం. అగౌరవంగా, బలవంతంగా సమాచారం పద్ధతులను ఉపయోగించడం తక్షణ సమ్మతిని డిమాండ్ చేయడం వంటి ఈ చర్యలు పాఠశాలల పరిపాలనను తీవ్రంగా దెబ్బ తీస్తున్నాయన్నారు. 10వేలకుపైగా పాఠశాలల యాజమాన్యాల్లో 3లక్షల మళ్లీ సిబ్బందితో అశాంతిని సృష్టిస్తున్నాయన్నారు. ఈ ఆందోళనలు ప్రభుత్వం వెంటనే గమనించాలని నియమాల ఆధారిత పారదర్శక అమలును నిర్ధారించాలని, లక్షలాది మంది పిల్లలకు సరసమైన నాణ్యమైన విద్యను కట్టుబడి ఉన్న నిరంతర వేధింపులను ఆపాలని వారు కోరుతున్నారు. స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ రమణారెడ్డి, జాయింట్ సెక్రెటరీ జి.ప్రభాకర్, డిస్ట్రిక్ట్ సెక్రెటరీ రామ్మోహన్ రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గం ప్రెసిడెంట్ కోటేశ్వర్ రెడ్డి, గౌరవాధ్యక్షుడు సుబ్బయ్య, వివిధ పాఠశాల కరస్పాండెంట్లు జి.సురేష్ బాబు, ఎం.చెన్నారెడ్డి పాల్గొన్నారు.

విద్యాశాఖకు జాతీయస్థాయి గుర్తింపు

ప్రజాశక్తి-అనంతసాగరం

ఐగాట్ కర్మయోగి కోర్సులలో మండల విద్యా శాఖకు జాతీయ స్థాయి గుర్తింపు తీసుకువచ్చిన చిలకలమర్రి జెడ్‌పి హైస్కూల్ గణిత ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డిని మండల విద్యాశాఖ బుధవారం ఘనంగా సత్కరించారు. ఎంఇఒలు పి.పద్మనాభం, కె.ప్రభాకర్ రెడ్డి శాలువా, మెమెంటోతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఇఒ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఐగాట్ కర్మయోగి ప్లాట్ ఫారంలో ఉపాధ్యాయుడు 413 కోర్సులు పూర్తి చేసి జాతీయ స్థాయిలో 10వ ర్యాంకు సాధించడం హర్షణీయమన్నారు. కార్యాలయ సిబ్బంది గిరి, ఐఇఆర్‌టి నరసింహ, ఉపాధ్యాయులు కృష్ణయ్య, సుబ్బరాయుడు, నాయబ్‌భాషా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

'వంగవీటి' కాంస్య విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-కావలి

వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్డుపై, రైతుబజార్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కావలి ఎం.ఎల్.ఎ. దగుమాటి వెంకటకృష్ణారెడ్డి అధ్యక్షతన, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, విజయవాడ మాజీ ఎం.ఎల్.ఎ. వంగవీటి మోహన్‌రంగా తనయుడు వంగవీటి రాధాకృష్ణ డ్రోన్‌ద్వారా ముసుగు తొలగించి, విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో విగ్రహావిష్కరణ కమిటీ కన్వీనర్ దేవరకొండ శ్రీనివాసరావు, పసుపులేటి బాబురావు, జనసేన సిద్ధు, కాపు నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, పాలడుగు రంగారావు, కూటమి నాయకులు, ప్రజలు, రంగా అభిమానులు, పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ చేస్తున్న మంత్రులు, ఎంఎల్ఎ

కోవూరు బజార్ సెంటర్‌లో గుంతమయంగా ఉన్న రోడ్డు

కోవూరు బజార్ సెంటర్ రోడ్డు వెడల్పునకు మోక్షమెప్పుడో..

- అక్కడక్కడ గుంతలు - ట్రాఫిక్‌తో అవస్థలు
- గాయాలపాలవుతున్న ద్విచక్ర వాహనదారులు
- పట్టించుకోని అధికారులు, నాయకులు

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు బజార్ సెంటర్ ఇరుకుమయంగా తయారైంది. రోడ్డు వెడల్పునకు ఎన్నోసార్లు అధికారులకు, గతంలోని ఎంఎల్ఎలకు స్థానిక ప్రజలు వినతిపత్రాలు సమర్పించారు. అయినను పట్టించుకున్న దాఖలాల్లేవు. గతంలో రోడ్డు వెడల్పునకు గుర్తులు కూడా వేశారు. అవి ఏమయ్యాయో అర్థం కాని పరిస్థితి నెలకొంది. రోజు రోజుకు ట్రాఫిక్ రద్దీ ఎక్కువ కావడంతో ఉద్యోగస్తులు, ఇతర ప్రయాణికులు, ఆస్పత్రులకు వెళ్లే రోగులు ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. అదే విధంగా నడి బజార్ సెంటర్‌లో రోడ్డు గుంతలమయంగా ఉంది. విద్యార్థులు సైకిళ్లు, ద్విచక్రవాహనదారులు పడి గాయాలైన సందర్భాలున్నాయి. దానికి తోడు కుక్కల బెడద ఎక్కువగా ఉంది. దీని గురించి గతంలో పంచాయతీ కార్యదర్శి దృష్టికి కూడా తీసుకెళ్లిన సందర్భాలున్నాయని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు.పీర్ల్ కాలువ దుర్గంధమయంగా ఉంది. ముక్కుపుటాలు అదిరేలా దుర్వాసన వెదజల్లుతుంది. దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. సైడు కాలువల్లో ఆయిల్ బాల్స్, ఫాగింగ్ మిషన్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏదేమైనా బజార్ సెంటర్ రోడ్డు వెడల్పునకు మోక్షమెప్పుడా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. సంబంధిత నాయకులు గానీ, అధికారులు గానీ పట్టించుకొని సమస్యను పరిష్కరించగలరని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

గడువులోగా కలపను తొలగించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలం పరిధిలోని గండిపాలెం జలాశయం దిగువ పరివాహక ప్రాంతాలైన గ్రామాల్లో చిల్లచెట్లు నరికివేత కోసం వేలం నిర్వహించినట్లు ఇన్‌ఛార్జి ఇరిగేషన్ డిఇఇ కె.చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం జరిగిన వేలంను నిర్వహించి ఆయన మాట్లాడుతూ దేకూరుపల్లి గ్రామానికి చెందిన కె.వెంకటేశ్వర్లు రూ.90,600 దక్కించుకున్నట్లు తెలిపారు. దాంతో వేలం ఖరారు చేస్తూ నిర్ధేశించిన గడువులోగా కలపను తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో ఎఇఇలు సిహెచ్. వేణు, కె.సురేష్ పాల్గొన్నారు.

In The Court of The Principal Senior Civil Judge : Nellore
I.P.No. 43 / 2025
Munjuluru Jayachandra,
Prop. **MLR Traders,** C/o D.No. 5-132, Kamsali Veedhi, Near Pandurangaswamy Temple, Stonehousepet, Nellore. - Petitoner
Vs
1. **Vijaya Lakshmi Industries,** Yellanur Road, Tadipatri, Anantapur.
2. **Venkata Nagendra Industries,** Ravi Venkatamplalli (V), Tadipatri, Anantapuram.
3. **Sri Mahalakshmi Dall Producers,** Mecheria Road, Beside Mirchi Yard, Atmakuru, Durgi, Guntur Dist.
4. **Kubera Dall Mill,** Burripalem Road,Tenali.
5. **Siva Datta Dall Mill,** Paritala, Kanchi Kacherla Mandalam. A.P.
6. **Sri Srivani Agro Processing Industry, MG. Partener. Namburu Siva Sankara Rao,** Burripalem Road, Nelapadu Village, Tenali Mandal, Guntur District.
7. **Subhash Forest,** B 41 Market Yard Latur, Maharastra.
8. **Shanmukha Industries,** 16-2, Moula Nagar, Gollapudi, Vijayawada.
9. **Sri Guru Raghavendra Fried Gram Mill,** Near Railwya Gate, Tadipatri, Anantapur.
10. **Venkata Murugan Friedgram Industries,** Yellanur Road, Tadipatri, Anantapuram.
11. **Hari Priya Dall Producers,** Pro: **Konda Ganga Priyanka,** Yallanur Road, Tadipatri, Anantapuram.
12. **Hari Priya Industries,** Pro. **K.V.Narayana,** Yallanur Road, Tadipatri, Anantapur.
13. **Sri Venkata Karthikeya Industries,** Flat No.128, Road No.9 IDA Park, Kondapalli, Vijayawada - 521228.
14. **Axis Bank,** Main Branch, Near RTC Bus Stand, Nellore.
15. **Bajaj Finance,** D.No.26/16/370, 2nd Floor, MC Arcade Mini Bypass Road, Kondayapalem, Nellore.
16. **Indifi Technologies Private Ltd,** Plot No.19, Ground Floor, Black-C, Sewa Tower, Sector-18, Phase-4, Udyog Vihar, Gurugram, Haryana State.
17. **Lendingkart Finance Limited, Corporate Office,** 4th Floor, 401, Iconic Syamal Cross Road, Statlite, Ahmadabad, Gujarat State.
18. **Flexi Loans,** No.119, 2nd Floor, Greenways Towers, St. Mary's Road, Abhirampuram, Chennai.
19. **P.V. Ramana,** New Srinivasa Provisions, Swagath lodge, Opp. AC Subbareddy Vegitable Market, Nellore.
20. **Sri Siddeswara Agro Products,** Siddipet, Telangana.
21. **Menta Venkata Ramarao,** Chinnamachanuru Post, Marripadu Mandal.
22. **Sree Manjunadha Industries,** Thadiparthi, Ananthapur Dt. - Respondents

జనరల్ నోటీసు
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటిషనరు అయిన **Munjuluru Jayachandra** దివాలా తీసినందున ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై కోర్టులో **I.P. No. 43/2025** ను పిటిషన్ దాఖలు చేసియున్నందున సదరు I.P. పిటిషన్ లో ఎవ్వరికైనను ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల **తేది: 10-9-2025** న వాయిదా వేసియున్నారు. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసింది యావన్మందికి తెలియజేయడమైనది.
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
పి.శ్రీనివాస రావు, B.A.L., B.L.,
పిటిషనర్ తరఫు అడ్వకేట్, నెల్లూరు.

కోర్టు వారి సమనులు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు అద్దంకి.
O.S. No. 297/2024
బిట్వీన్
స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మార్టూరు బ్రాంచ్,
తరుపున మేనేజర్ గారు .... వాది
మరియు
గడి కుమార్ బాబు .... ప్రతివాది
To
ప్రతివాది : గడి కుమార్ బాబు,
తండ్రి హరి గోపాల్, డోర్ నెంబర్: 27-3-390,
A.C.నగర్, స్టోన్ హౌస్‌పేట, నెల్లూరు,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా,
ప్రతివాది మీపై, వాది అయిన స్టేట్ బ్యాంకు ఆ ఫ్ ఇండియా మార్టూరు బ్రాంచ్ వారు తమ బాకి రాబట్టుకోనుటకు, మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు అద్దంకిలో ఒ.యస్. నం. 297/2024 దావా వేయగా, ప్రతివాది అయిన మీకు అనేక పర్యాయములు దావా సమన్లు పంపినను తీసుకోనకుండా కాలయాపన చేయుచున్నదున కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు జారిచేయమని ఉత్తర్యులు ఇచ్చియున్నారు. కావున తేది: 09-07-2025న ఉదయం గం: 10-30 ని: లకు మీరు స్వయంగా గాని లేక, మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలియజేసుకోనవలయును. లేని యడల సదరు దావాను మీపరోక్షమున విచారించి తీర్మానించ బడునని తెలియజేయదమైనది.
వాయిదా తేది: 09-07-2025
అద్దంకి
తేది: 02-07-2025 ఇట్లు
నాదెండ్ల దశరధరామయ్య
వాది తరుపు అడ్వకేట్ , అద్దంకి.

In the Court of the Principal Junior Civil Judge : Nellore
O.S.No. 1141 / 2023
Naramala Lavanya - Plaintiff
Vs
Nellore Kistaiah - Defendant
Notice to Defendant
Nellore Kistaiah,
S/o **Rama Krishnaiah,**
Resident of Uppu Savadi,
Narukuru Village, T.P.Gudur Mandal,
Nellore District.
పై నెంబరు కేసులో వాది మీమీద పై వారికోర్టులో ప్రామిసరి బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే29-7-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
కోవూరు సుకుమార్, M.Sc., M.Tech., LLB.,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.

సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి-అనంతసాగరం : జులై 9వ తేదీన జరిగే ఒక్కరోజు సార్వత్రిక సమ్మెలో పాల్గొనేందుకు సడఎస్ ప్రాజెక్ట్ ఆఫీసులో సమ్మె నోటీసును సిఐటియు మండల కార్యదర్శి అన్వర్‌బాషా, తహశీల్దార్‌కు అందజేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులు సునీత, భాగ్యమ్మ తదితరులున్నారు.

మహారాజశ్రీ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు ప్రధాన జిల్లా జడ్జి వారి కోర్టులో
ట్రాన్స్‌ఫర్ ఒరిజినల్ పిటిషన్ 194 / 2025
మెజర్స్ పోతీస్ పవర్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్,
రెప్రజెంటెడ్ బై మేనేజింగ్ డైరెక్టర్
ఓజిలి కృష్ణా రెడ్డి - పిటిషనరు
వర్సెస్
1. కొండూరు శ్రీనివాసులు రెడ్డి
మరియు 5 మంది - రెస్పాండెంట్లు
టు,
1. **దేవిరెడ్డి శీనమ్మ** (3వ రెస్పాండెంటు)
భర్త **చంద్రశేఖర్ రెడ్డి,**
2. **జ్యోతి మనోరమ,** (5వ రెస్పాండెంటు)
భర్త **జగదీశ్వర రెడ్డి, T1,** బాలాజీ రెసిడెన్సీ, 1వ క్రాస్, 3వ మెయిన్ రోడ్, శ్రేయాస్ సురక్ష అపార్ట్‌మెంటు ప్రక్కన, సార్వభౌమ నగర్, విజయ బ్యాంక్ లే-అవుట్, బిలేకహల్లి, బెంగళూరు - 560076. అను వారలకు
పిటిషనరు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కోవూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో మీపై O.S.No.15/2011 నంబరున వేసి ఉన్న దావాను శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వేరొక Competant కోర్టునకు ట్రాన్స్‌ఫర్ చేయమని కోరుచూ పై కోర్టు నందు పిటిషను వేసి ఉన్నారు. సదరు పిటిషను మీ నోటీసు నిమిత్తము **తే16-07-2025 ది**కి వేసి ఉన్నది. కావున పై తేదిన **ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయముగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియజేయ వలసినది. లేనియెడల పై పిటిషనును మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయబడును.
//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
జి.శేషమ్మ, బి.ఎస్‌సి., బి.ఎల్.,
పిటిషనరు తరపు వకీలు, సెల్: **9247479525**

In The Court of The 1st Addl. Senior Civil Judge : Nellore
I.P.No. 42 / 2025
Munjuluru Chiranjeevi,
Prop. **Amruthavalli Traders,** C/o D.No.5-132, Kamsali Veedhi, Near Pandurangaswamy Temple, Stonehousepet, Nellore. - Petitoner
Vs
1. **M/S Sri Aruna Industries,** Vedurupaka Road, Pasalapudi, Rayavaram Mandal, East Godavari District.
2. **Shri Balaji Dal Mills,** Post box No.1, Mainroad, Hinganghat, Wardha-442301 Maharastra.
3. **M/S Srinivas Agro Products,** Rajiv by-pass road, Hanuman Nagr, Siddipet, Telangana-502103.
4. **Sadik & Co. General Merchants & Commission agents,** 44, acharappan street, Chennai-600001.
5. **Maruthi Agro Products,** Iffcosez backside,uchguntapallem village, Dagadarthi mandal, SPSR Nellore-524240,
6. **Sri Mahalakshmi Dall Producers,** 25-26, D.No0542/c,Macherla Road, Atmakur, Durgi, Guntur Dist.
7. **Sri Lakshmi Venkateswara Hygienic foods Pvt.Ltd,** Dr.No.10-92 to 95, Near mahalakshmi temple, Kanedu,balabhandrapuram, Biccavolu (M), East Godavari dist.
8. **Sri Veeranjaneya Traders,** 6-1-42, Ayitha complex, shop NO-6, Pappula Street S/o Late Sriramulu, Stonehousepet, Nellore-524002.
9. **Ghanshadas Darak Industries,** 1-6-63,1-6-63/A,Industrial Area, Hydrabad Road,Narayanapet Telangana-509210.
10. **Megacity Flour Mills Pvt.Ltd,** 99/A, Station Road, Timmarpur Rangareddy, Telangana-509325,
11. **Mohamed Taher Traders,** 16/25,Thatha Muthiappan Street Broadway, Chennai-600001.
12. **Noble Trading,** 124 Varada Muthiappan street, Chennai.
13. **Sachin International Proteins Pvt Ltd,** her Near Karadkhel pati, Udgir Tq, Udgir dist Latur,Maharastra.
14. **SVS Food Processors Pvt.Ltd,** Survey No:248 & 249, Singannaguda(v), Mulugu (M),Siddipet Dist, Telangana-502336.
15. **Sri Lakshmi Venkateswara Hygienic foods Pvt.Ltd,** Dr.No.10-92 to 95, Near mahalakshmi temple, Kanedu,balabhandrapuram, Biccavolu (M), East Godavari dist, Andhra Pradesh-533343
16. **Sri Annapurna Roller Flour Mill,** 7-4 Gaganpahad, RR District. Hydrabad, Telangana-500052 Cell:9642134000
17. **NVL Rice Mill,** 25-26 Pro Darsipudi Sankar, D.No.11-47/b,Survey No544, Gorsa Road, Pithapuram, Andhra Pradesh.
18. **Axis Bank,** Main Branch, Near RTC bus stand, Nellore.
19. **Bajaj Finanace,** Do.No.26/16/370, 2ND Floor, MMC Arcade, Mini Bypass Road Kondayapalem Nellore.
20. **Chinni Sathish,** Pappula veedhi, Nellore.
21. **Sriram Suresh, Suresh Traders,** Pappula Veedhi, Nellore.
22. **Dasa Lakshmi Narayana Siva Sarvani Traders,** Pappula Veedhi, Nellore.
23. **Venkateswarlu Jamgamsetty,** Tirumala traders, Pappula Angadi, Nellore.
24. **Amara Subramanyam,** Near Saibaba temple, FCI Colony, Nellore.
25. **Tummala Trading Company,** Vesinaga pappu mill, Opp.RSR High school, Nellore.
26. **Viveka, vesinaga pappu mill,** Opp.RSR High school, Nellore.
27. **Katakam Venkateswrlu, Jayalakshmi traders, Sri Sai Srinivasa dal mill** Near sheshareddy godowns, Pedda cherukuru, Nellore.
28. **MVS Surendra** Prop. **SPDAl Mill,** Lakshmi puram, Near Race Ratnam High school Nellore.
29. **Pettugani Lahar,** FCI Colony,Nellore.
30. **Murari Chetty Sudhakar Rao,** Balaji Nagar, Nellore
31. **Chinni Koteswararao,** AC Subbareddy Vegitable Market, Mdras Bus stand,MKT, Nellore.
32. **Pinni Ramesh,** Swagath Lodge, Madras bus stand, MKT. Nellore.
33. **Pinni Srinivasulu,** AC Subbareddy Vegitable market, Nellore.
34. **Raja Raghunatha Rao Vaisya bajjar,** vinjamur.
35. **Pasala Hazarathaiah,** Rebala veedhi, Library backside, Nellore.
36. **Pasala Satyendra Satyendra provisions,** Opp .Sali veedhi, stonehousepet, Main road,Nellore.
37. **Chamdha Ramanaiah,** Seetharamapuram, Nellore.
38. **SVR Provisions,** Main branch, Rapur.
39. **Gunuputi Sivaiah,** Chakali veedhi, Nellore.
40. **Venkataramaiah Maheswari provisions,** Patha market, buchireddypalem, Nellore,
41. **K.Satyanarayana Vengamamba provisions,** Settygunta Road, Nellore.

జనరల్ నోటీసు
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటిషనరు అయిన **Munjuluru Chiranjeevi** దివాలా తీసినందున ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై కోర్టులో **I.P. No. 42/2025** ను పిటిషన్ దాఖలు చేసియున్నందున సదరు I.P. పిటిషన్ లో ఎవ్వరికైనను ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల **తేది: 11-9-2025** న వాయిదా వేసియున్నారు. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసింది యావన్మందికి తెలియజేయడమైనది.
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
పి.శ్రీనివాస రావు, B.A.L., B.L.,
పిటిషనర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

విలేజ్ హెల్త్ క్లినిక్‌లో చోరీ

ప్రజాశక్తి-వింజమూరు

మండల కేంద్రమైన వింజమూరులోని 5వ సచివాలయం పరిధిలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లో బుధవారం గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేశారని హెల్త్ క్లినిక్ ఎమ్‌ఎల్‌హెచ్‌పిఒ విజయలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. హెల్త్ క్లినిక్‌లోని కంప్యూటర్ కుర్చీలు పరికరాలు చోరీ చేశారని గతంలో కూడా కిటికీలు తలుపులు పగలగొట్టి ప్రయత్నం చేశారని తెలిపారు. ఈ హెల్త్ క్లినిక్ పరిసరాల్లో కొంతమంది మందుబాబులు అక్కతాయిలు తిరుగుతుంటారని ఈ పరిసరాల్లో మందు బాటిల్స్ ఎక్కువగా పడేస్తుంటారని తెలియజేశారు. వింజమూరు ఎఎస్ఐ ఫిర్యాదు తీసుకుని వెంటనే హెల్త్ క్లినిక్‌లోకి వచ్చి పరిశీలించి పరిసరాలు అన్నింటిని నమోదు చేసుకొని త్వరలోనే దొంగతనానికి పాల్పడిన వాడిని పట్టుకుంటామని వారి కోసం వెంటనే గాలింపు చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామస్తులు, ప్రజలు, స్థానికులు ఈ దొంగతనానికి పాల్పడిన వారి వెంటనే పట్టుకొని శిక్షించాలని కోరినారు పోలీసులు కేసు నమోదు చేసుకుని పరిశీలిస్తున్నారు.

చెత్తను తొలగించాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో దీర్ఘకాలికంగా పేరుకు పోయిన చెత్తను ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ బుధవారం పరిశీలించి వెంటనే తొలగించాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఆయనతో పాటు ఉప మండల పరిషత్ అభివద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్ పరిపాలనాధికారి, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆత్మకూరు క్లస్టర్ ఎపిడి ప్రతాపరెడ్డి అధ్యక్షతన బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతాపరెడ్డి అన్ని పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లతో రివ్యూ నిర్వహించారు. అందులో భాగంగా లేబర్ టార్గెట్ వర్సెస్ అచీవ్మెంట్, ఫామ్ పాండ్స్ కొత్తవి గుర్తించడం, ప్రోగ్రెస్‌లో ఉన్న వాటిని కంప్లీట్ చేయడం, హార్టీకల్చర్ ప్లాంటేషన్ పండ్ల తోటల పెంపకంపై మంజూరు అయినటువంటి వాటిని చేయుట, వ్యక్తిగత కంపోస్ట్ ఫిట్స్ ప్రణాళికల అంచనా, హౌసింగ్ స్టేజ్ 100శాతం పూర్తి చేయడం తదితర విషయాలపై రివ్యూ చేశారు. సమావేశంలో ఎపిఒ శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్ సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పండ్లు పంచుతున్న దృశ్యం

బిఎంఆర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-బిట్రగుంట

రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు పుట్టినరోజు సందర్భంగా బుధవారం భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలోని సభ్యులకు బి.ఎం.ఆర్ యువసేన అధ్యక్షులు షేక్ సమీవుల్లా భోజనాలు, పండ్లు, స్వీట్లు అందజేశారు. కార్యక్రమంలో మద్దూరుపాడు మాజీ సర్పంచ్ బాలకృష్ణ, కాపు నాయకులు నువ్వుశెట్టి జనీష్, బోయపాటి సుధాకర్, దేవరల తిరుపతి, వీర అభిమానులు కడనూతల శివకుమార్, రావి నూతల రాము, డబ్బేరు శ్రీధర్ రావు, అబ్దుల్ రహీమ్, గునిమిమి ప్రసన్న కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన అందించడమే ధ్యేయం

ప్రజాశక్తి-విడవలూరు

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. మండలంలోని రామ చంద్రాపురం, రామతీర్థం గ్రామాలలో ఇంటిటికి తెలుగుదేశం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. ఇంటింటికెళ్లి ఆమె ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఆమె ప్రజల నుంచి ఇళ్లు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లకు సంబంధించిన వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఎక్కడికెళ్ళినా చాలా మంచి ప్రభుత్వమని ప్రజలు ప్రశంసిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ప్రభుత్వం అమలు చేసిన పెన్షన్ల పెంపు, ఉచిత సిలెండర్లు, మత్స్యకార సేవలో, తల్లికి వందనం పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. విద్యాశాఖామంత్రి లోకేష్ చేపట్టిన విద్యా సంస్కరణలు ఫలితాలిస్తున్నాయన్నారు. గతంలో నాలుగైదు తరగతులకు ఒకే టీచర్ ఉంటే ఇప్పుడు క్లాస్‌కు ఒక టీచర్ నియామకం చేశాక ప్రజలు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదించేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. స్థానిక నాయకులు ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు తెలియచేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పుల్లారెడ్డి, హరిరెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, ఆవుల వాసులతో పాటు పలువురు టిడిపి నాయకులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంఎల్ఎ

రైల్వేగేటు పనులను పూర్తి చేయాలి

ప్రజాశక్తి-వెంకటాచలం

కాకుటూరు ఎఫ్‌సిఐ గోడౌన్స్ వద్ద నుండి గొలగముడి వెళ్లే మార్గంలో రైల్వే గేట్ సుమారు 3నెలల నుంచి మూసివేసి ఉంది. ఈ మార్గం గుండా ప్రముఖ పుణ్యక్షేత్రం గొలగమూడి వెంకయ్య స్వామి వద్దకు రోజువారి 200 నుంచి 300 మంది భక్తులు వెళుతుంటారు. శనివారం సుమారు ఒక వెయ్యి మంది వెంకయ్య స్వామి భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకొని వెళ్తుంటారు, రైల్వే గేటు మూసివేసిన కారణంగా వెంకటాచలం మీదుగా సర్వేపల్లి అడవి మార్గంలో తిక్కవరపాడు మీదుగా సర్వేపల్లి చెరువు దగ్గర నుండి గొలగమూడి చేరుకొనుటకు సుమారు 17 కిలోమీటర్లు దూరం ఉంది. ఈ గేటు మూసివేసిన దానివల్ల కంటే పల్లి గ్రామ ప్రజలు, రైతులు చాలా ఇబ్బందులకు గురై రైల్వే అధికారులను పలు దపాలు గేటు విషయమై అడిగారు. అండర్ పాస్ బ్రిడ్జి శాంక్షన్ అయి ఉందని అందువల్ల మూసేశామని తెలియజేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూపకుండా ఎలా గేటు మూసివేస్తారని సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మిక సంఘం రైల్వే అధికారులను అడగగా అటుపక్కగా ఉన్న మినీ అండర్ పాస్ బ్రిడ్జి ఉఉందన్నారు. దానిని రిపేర్ చేసి ఇస్తామని చెప్పి 15 రోజులు అయింది. ఎంతకి చేయకపోవడంతో బుధవారం సిఐటియు కాకుటూరు ఆటో యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు షేక్ రఫీ, పొట్టేళ్ల రవిచంద్రల ఆధ్వర్యంలో ఆటో కార్మికులు పలుగు, పార, టకారలతో అండర్ పాస్ బ్రిడ్జిని ఆటోలు వెళ్లే విధంగా ప్రజల సౌకర్యార్థం గొలగమూడి వెంకయ్య స్వామి భక్తుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని ఆటో కార్మికులు శ్రమ దానం చేశారు. అండర్ పాస్ బ్రిడ్జిని శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మారుబోయిన రాజా పాల్గొని జూలై 9న దేశవ్యాప్త కార్మిక సమ్మె లో ఆటో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాము ఏడుకొండలు, కోలా రామయ్య, కిరణ్, జి వెంకటేశ్వర్లు, గోపాలయ్య స్వామి, వెంకటకృష్ణ, రఘురామయ్య, ఉప్పు నరసింహా, ఈగ రత్నయ్య, ఆటో స్టాండ్ సభ్యులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న ఆటో యూనియన్ నాయకులు

మస్తానమ్మ దర్గాను ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు నగరం

స్థానిక వెంకటేశ్వరపురంలోని మస్తానమ్మ దర్గాను, మరలా పునర్నిర్మాణం చేపట్టేలా అధికారులు చర్యలు చేపట్టాలని, ఆ దర్గా కమిటీ సభ్యులు షేక్.ముక్తియార్ కోరారు. నగరంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు గత 40 సంవత్సరాల నుంచి దర్గా తమ ప్రాంతంలో ఉందని తెలిపారు. ఆ దర్గాలో నిత్య పూజలు చేస్తూ, సేవ చేసేవారమని అన్నారు. సుమారు 15 అంకణాల స్థలంలో దర్గా నిర్మాణం ఉండేదని తెలిపారు. వెంకటేశ్వరపురం ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టారన్నారు. బ్రిడ్జి నిర్మాణంలో దర్గాకు ఎటువంటి ఇబ్బందే ఉండదని అప్పటి అధికారులు తమకు విన్నవించారని తెలిపారు. ఈ క్రమంలో ఈ ఏడాది, రాత్రిపూట బ్రిడ్జి నిర్మాణ పనులలో భాగంగా దర్గాను కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా దర్గాను కూల్చివేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి దర్గా పునర్నిర్మాణం చేపట్టి న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో షేక్.సాజిత్, షేక్.యాస్మిన్, షేక్.అహ్మద్, షేక్.సల్మా తదితరులు పాల్గొన్నారు.

ఫొటోలు చూపుతున్న ముస్లిం నాయకులు

లేగుంటపాడులో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి-కోవూరు

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం లేగుంటపాడు, పదుగుపాడుగ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి టి.రజని హాజరై రైతులకు పంట బీమా ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాలని సూచించారు. ఇందుకోసం విలేజ్ రెవెన్యూ అధికారిని సంప్రదించాలని తెలియజేశారు. బీమా ద్వారా పంట నష్టాల సమయంలో రైతులకు ఆర్థిక భద్రత లభిస్తుందని వివరించారు. కార్యక్రమంలో సహాయకులు శ్వేత లేఖ,సుభాషిణి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ ప్రసన్నకుమార్‌రెడ్డి

జగన్ పరిపాలనలో రాష్ట్రం సుభిక్షం

ప్రజాశక్తి-కోవూరు

రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన ఐదేళ్లు రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో సుభిక్షంగా జీవించారని, ఈనాడు అది కనుచూపు మేర కనిపించడం లేదని మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు. కోవూరు వైసిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి ఏడాది పూర్తయినా చెప్పుకోదగ్గ పథకం ఏ ఒక్కటి లేదన్నారు. ఇటీవల వైసిపి చేసిన నిరసనల కారణంగానే తల్లికి వందనం (అమ్మ ఒడి) వేయడం జరిగిందన్నారు. అది కూడా చాలా మందికి అందలేదన్నారు. చంద్రబాబునాయుడు టైం బాగుండి ఈవీఎంల ద్వారా ముఖ్యమంత్రి అయ్యారే కాని ప్రజలు ఇచ్చే తీర్పు కాదన్నారు. ప్రజలు 40 శాతం మంది ఓటర్లు జగన్ పక్షాన ఉన్నారన్నారు.కార్యక్రమంలో మండల కన్వీనర్లు శ్రీనివాసులురెడ్డి, అనూప్‌రెడ్డి, సతీష్‌రెడ్డిలతో పాటు నాయకులు దినేష్‌రెడ్డి, నరసింహులురెడ్డి, సుబ్బారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, షాహుల్, రఫీ, శ్రీలత, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

6న భ.ని.కా.రూరల్ మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు

ఈనెల 6 తేదీ భవన నిర్మాణ కార్మిక సంఘం రూరల్ మహాసభ కామ్రేడ్ మన్సూర్ భవన్‌లో జరుగుతుందని, సభను జయద్రం చేయాలని ఆ సంఘం రూరల్ అధ్యక్ష కార్యదర్శులు ఖలీల్, కొండా ప్రసాద్, ఎం సుధాకర్ పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు అనుబంధం 25 డివిజన్ భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశం బుజబుజ నెల్లూరు జక్కా వెంకయ్య ఆఫీస్ నందు జరిగింది. భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై మాట్లాడారు. అనంతరం 13. మందితో కమిటీ ఏర్పడింది. అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా బాలకష్ణ .ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో శాఖ కార్యదర్శి కృష్ణమూర్తి, వెంకయ్య. ఆదాం, ఎం సీనయ్య, రఫీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.